# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

శనివారం, సెప్టెంబర్ 22, 2012

13 వ శా. స. X సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 5

శక సంవత్సరం – 1934, భాద్రపదం – 31

**SATURDAY, THE 22nd SEPTEMBER, 2012**

**13 L.A. X SESSION, VOL— VI No. - 5**

**31 - Bhadra, 1934 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |

శ్రీ కె. రాజ్ కుమార్
శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం
శ్రీమతి టి. సత్యవేద కుమారి
శ్రీమతి ఎ. చంద్రభాగ

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (10వ సమావేశం : ఐదవరోజు)

## శనివారం, సెప్టెంబర్ 22, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా కార్యక్రమం

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)

4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

5. ప్రభుత్వ లెక్కల సమితి నివేదికల సమర్పణ

6. ప్రకటన-1

జాబితాలో పేర్కొనబడని నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు జవాబులను సభాసమక్షములో ఉంచుట గురించి

7. ప్రకటన-2

నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు జవాబులు రాని వాటి గురించి

8. సభా కార్యక్రమం

9. సంతాప ప్రతిపాదనలు

10. సభా కార్యక్రమం

11. 13 శాసనసభ 10వ సమావేశపు గణాంక వివరముల పట్టిక

------------

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## శనివారం , సెప్టెంబర్ 22వ తేది , 2012

....

ఉ.9.00

**(THE HOUSE ASSEMBLED AT 9.00 A.M., WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

....

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

I have received Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri B.K.Partha Sarathi and others regarding the need to discuss the failure of monsoon adversely affecting khariff crop is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Eatela Rajender & others and Sri Nagam Janardhan Reddy regarding the need to adopt a resolution for a separate Telangana State is disallowed.
3. Adjournment Motion given notice of by Sri T.Bala Raju and others regarding the need to prevent contagious diseases in tribal areas is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi and others regarding the need to fill up the vacancies of police constables in the State including those in Hyderabad is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G.Mallesh and others regarding the need to discuss pollution caused due to open cast mining in Adilabad District is disallowed.
6. Adjournment Motion given notice of by Sri E.Lakshminarayana regarding the need to give legal status to SC & ST Sub Plan is disallowed.
7. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy regarding the need to discuss the fulfillment of promises made to VRAs. during the strike Period is disallowed.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ, తమ స్థానాల నుండి ముందుకు వచ్చి ' వ్యవసాయానికి ఏడు గంటల కరెంటు ఇవ్వాలి, విద్యుత్ పైన చర్చ జరగాలి' అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ పేపర్ ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): اسپیکر صاحب! پوری ریاست میں اور خاص طور پر حیدرآباد میں پولیس کانسٹیبلس کی کئی جائیدادیں vacant ہیں۔ ہوم منسٹر کو بولئے کہ ان کو جلد سے جلد fill up کریں۔

(ఇదే సందర్భంలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని 'తెలంగాణాపై శాసన సభలో వెంటనే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి' అంటూ నినాదాలు చేస్తూ పేపర్ ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

MR.SPEAKER: I can only urge the Members to go back to their seats. Please co-operate. దయచేసి సహకరించండి. సభను మనం గౌరవప్రదంగా నడుపుకుందాం. I can only urge the Members to go back to their seats. Please co-operate.

(INTERRUPTIONS)

Today is the last day. Please co-operate. Let us take up Short Discussion on the subjects that were identified. దయచేసి సహకరించండి. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

డా. నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు)ః (మైకు లేకుండా) తెలంగాణాపై తీర్మానం పెట్టకుండా ఎలా కూర్చోమంటారు సార్!

MR.SPEAKER: I can only urge you to go back to your seats. Please go back to your seats.

(అంతరాయం)

షార్ట్ డిస్కషన్‌లో చర్చిద్దాము, దయచేసి సహకరించండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు) ః (మైకు లేకుండా) స్పీకర్ సార్ కాలువల్లో నీళ్లు లేవు, గ్రామాల్లో కరెంటు లేదు సార్. రైతులు ఎట్లా వ్యవసాయం చేయాలి.

(అంతరాయం)

Mr. Speaker: I request the members to please go back to your seats. దయచేసి సహకరించండి.

(అంతరాయం)

మొట్టమొదటి ప్రశ్న సభ్యులు ఏ. రాజేందర్ గారికి సంబంధించినది వుందండీ. Let us take up the question hour. These are the questions postponed on the second day.

(INTERRUPTIONS)

Yes, Chief Whip Garu.

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె) ః అధ్యక్షా, ఇవాళ అసెంబ్లీకి చివరి రోజు. అసెంబ్లీ ప్రారంభం కాకముందు చాలా విషయాలు చర్చించాలని సభ బయట అనేక సందర్భాల్లో కోరారు. దయచేసి నేను కోరేదేమంటే చివరి రోజైనా కనీసం విద్యుత్తు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ సమస్యలపై చర్చించడానికి గౌరవ సభ్యులందరూ సహకరించాలి. ఈ విషయమై రాష్ట్ర ప్రజానీకమంతా ఎదురుచూస్తోంది. దయచేసి అన్ని రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. ముఖ్యంగా తెలంగాణా అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో వుంది కాబట్టి తప్పకుండా ఆలోచన చేస్తారు. దయచేసి సమస్యల పరిష్కారానికి అందరూ కూడా సహకరించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Please go back to your seats.

(MEMBERS BELONGING TO TDP AND TRS PARTIES CONTINUED RAISING SLOGANS)

Today is the last day. Please co-operate. Let us take up question hour and then we will take up short discussion on Power situation prevailing in the State.

(''సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలి'' – అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేస్తుండగా, ''తెలంగాణాపై శాసన సభలో తీర్మానం చేయాలి'' – అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభకు తీవ్ర అంతరాయం)

I request the Floor Leaders to call back their Members. Let us take up the business of the House. దయచేసి సహకరించండి. ఈ రోజు సమావేశాలకు చివరి రోజు. దయచేసి మీరందరూ సహకరించండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ః (మైకు లేకుండా) స్పీకర్ సార్, సాగర్ క్రింద గాని, డెల్టా క్రింద గాని 6 జిల్లాల్లో 35 లక్షల ఎకరాలకు ఇంత వరకు నీటిని విడుదల చేయలేదు. ఈ ప్రభుత్వంలో రైతులు చచ్చిపోతున్నారు. మిర్చి పంట ఎండిపోతోంది. సాగర్‌కు వెంటనే నీటిని విడుదల చేయాలి సార్.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఎస్.... మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్....

ఉ. 9.10

శ్రీ డి.శ్రీధర్ బాబు (శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి)ః అధ్యక్షా, ఇది అయిదవ రోజు, దయచేసి ప్రతిపక్షాలకు సంబంధించిన గౌరవ సభ్యులను, ఫ్లోర్ లీడర్లను కోరుతున్నాము. పదే పదే కోరుతున్నప్పటికీ ప్రజా సమస్యల పైన చర్చించడానికి వారు ఏ విధంగా  సహకరించకపోవడం చాలా దురదృష్టకరం.  మీరు సభను నడిపించాలనే ఉద్దేశంతో ఈ రోజు అనేకమార్లు విజ్ఞప్తులు చేస్తున్నారు. మేము మా పక్షాన, ప్రభుత్వ పక్షాన ఆ రోజు బిఏసీలో పలు లఘు చర్చల గురించి అంగీకరించడం జరిగింది.  దాంట్లో ప్రధానంగా రాష్ట్రంలో ఉన్న విద్యుత్ పరిస్థితి పైన, ఫీజు రియంబర్స్‌మెంటు పైన, వారు చెబుతున్నట్లు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన, విష జ్వరాల నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల పైన, అనావృష్టి పరిస్థితుల పైన లఘు చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము. మేము ఆఖరి రోజైన ఈ రోజు కూడా దయచేసి వారందరినీ సహకరించమని కోరుతున్నాము.  చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము. మాకు చిత్తశుద్ధి ఉంది.  ఆయా అంశాల పైన చర్చ చేస్తే వారిచ్చే మంచి సూచనలు, సలహాలను తీసుకొని ఈ ప్రభుత్వ విధానంలో రైతుల విషయంలో గానీ, విద్యుత్ పరంగా ఉన్న ఇబ్బందుల గురించి గానీ, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయోజనకరమైన కార్యక్రమాల గురించి గానీ, రోగుల విషయంలో, విష జ్వరాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చెప్పడానికి మాకు ఆస్కారం ఉంటుంది. అనావృష్టి పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ యంత్రాంగం, ఆర్‌డబ్ల్యుఎస్ యంత్రాంగం తీసుకున్న చర్యల గురించి చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దయచేసి వారిని సహకరించమని కోరుతున్నాము.  ఇప్పటికైనా ఇది ఆఖరి రోజు చర్చకు ముందుకు రావాలని ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ వారిని ఖచ్చితంగా కోరుతున్నాము.   మేము పదే పదే టిఆర్ఎస్ పార్టీ మిత్రులను కూడా కోరుతున్నాము, సహకరించండి.  ఆ సమస్య ఏదైతే ఉందో తొందరలోనే కేంద్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయానికి వస్తుందనే నమ్మకంతో మేము ఉన్నాము. కనుక దయచేసి సహకరించమని వారిని కూడా కోరుతున్నాము.

MR.SPEAKER: Let us debate on the issues that you have raised.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ ః మీరందరూ వెల్‌లోకి వస్తే ఎట్లా చెప్పండి? నిరసన తెలుపడానికి  మీరు వెల్‌లోకి రానవసరం లేదు.  అందరూ వెల్‌లోకి వస్తే సభ ఎట్లా జరుగుతుంది చెప్పండి?

(అంతరాయం కొనసాగింపు)

దయచేసి సహకరించండి..

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః(మైక్ లేకుండా) ఈ ప్రభుత్వం సభ నుండి పారిపోతోంది సార్. చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్ లోకి వచ్చి నిలబడి "ప్రజా సమస్యలను చర్చించలేని అసమర్థ ప్రభుత్వం" అంటూ నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Please go back to your seats. I request the Members to please go back to their seats.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: The House is adjourned for one hour.

(Then the House adjourned at 9.13 a.m.)

ఉ.10.30

(The House re-assembled at 10.37 a.m. with the Hon'ble Speaker in the Chair.)

## సభా కార్యక్రమం

(INTERRUPTIONS FROM TRS AND TDP MEMBERS)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు (అనుబంధం-1)

MR.SPEAKER: All the questions are deemed to have been answered. Papers included in the agenda are deemed to have been laid. Reports of the Committee on the Public Accounts are deemed to have been presented to the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రం

"A copy of the 47th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2008, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ లెక్కల సమితి నివేదికల సమర్పణ

Sri R.Prakash Reddy, Chairman, Public Accounts Committee: Sir, I beg to present the following Reports of the Committee on Public Accounts (2012-2013):

1. Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil) for the years 2009-10 and 2010-11 pertaining to Animal Husbandry, Dairy Development and Fisheries Department.
2. Report on the Reports of the Comptroller and Auditor General of India (Civil) for the years 2004-05, 2007-08, 2008-09 and 2009-10 pertaining to Revenue Department.

MR.SPEAKER: Reports presented. I have an announcement to make.

## ప్రకటన –1

### జాబితాలో పేర్కొనబడని నక్షత్రపు గుర్తుగల మరియు నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలకు జవాబులను

### సభాసమక్షములో ఉంచుట గురించి

I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and the Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 27 starred questions and 17 unstarred questions which were not included in the list until 22nd September, 2012 are placed on the Table of the House. They shall form part of the proceedings of this House.

## ప్రకటన–2

### నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు

### జవాబులు రాని వాటి గురించి

I am also to announce to the House that in respect of starred, unstarred and the short notice questions which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

(కొందరు టిఆర్.ఎస్ సభ్యులు, డా.నాగం జనార్ధనరెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వెళ్లారు)

I request the Floor Leaders to call back their Members. Let us go on with the Business of the House.

(కొందరు టిఆర్.ఎస్ సభ్యులు మరియు డా.నాగం జనార్ధనరెడ్డి పోడియం దగ్గర నిలబడి "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అని నినాదాలు చేయసాగారు)

ఉ.10.40.

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు సర్వశ్రీ జోగు రామన్న, పోచారం శ్రీనివాసరెడ్డి, జి.అరవింద్‌రెడ్డి, గంప గోవర్ధన్, జూపల్లి కృష్ణారావు, నల్లాల ఓదెలుచే  పోడియం వద్ద నుంచి "తెలంగాణ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాలని, జై తెలంగాణ జై జై తెలంగాణ, తెలంగాణ మంత్రులు స్పందించాలి " అంటూ నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చున్న సీటు కంఫర్టబుల్‌గా ఉంది కదా, డా.నాగం జనార్ధన్ రెడ్డి గారు, ఎందుకు మీరు లేచి పోడియం వద్దకు వస్తున్నారు. ఈ రోజు చివరి రోజు. దయచేసి సహకరించండి. Let us go on with the Business of the House. Let us go into short discussion.  We will take up short discussion on the power issue.

(టి.ఆర్.ఎస్. సభ్యులచే నినాదాల కొనసాగింపు)

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేకుండా) సార్, మీకున్న విశేషాధికారాలను ఉపయోగించి  సభను నడిపించండి.

(అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned for one hour.

(The House then adjourned at 10.43 A.M.)

మ.**12.10**

**(The House Re-assembled at 12.17.p.m.  with the Hon'ble  Speaker in the Chair)**

## సభా కార్యక్రమం

(As soon as the House Re-assembled, T.D.P. Member Smt. Suman Rathode approached the Chair and started requesting the Hon’ble Speaker to accept the petition presented by her).

MR.SPEAKER:  I am taking up the condolence motion. Please go back to your seat.

శ్రీ ఇ. దయాకర్ రావు (పాలకుర్తి)ః పిటీషన్‌ని తీసుకోండి సార్.

MR.SPEAKER:  I request the Members to please take your seats.

(ఈ సందర్భంలో స్పీకర్ పోడియం వద్ద  నిలబడి వున్న తెలుగుదేశం పార్టీ సభ్యురాలు శ్రీమతి సుమన్ రాథోడ్ పిటీషన్‌ను స్వీకరించాలని పదే పదే గౌరవ సభాపతి గారిని అభ్యర్థించ సాగారు)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి) ః (మైకు లేకుండా) కనీసం ప్రభుత్వం పట్టించుకోకపోయినా, మీరన్నా పట్టించుకోండి సార్.  ఆమె ఇప్పటికే పది సార్లు పోడియం వద్దకు వచ్చి వెళ్లారు. కాబట్టి, పిటీషన్‌ని తీసుకోండి సార్.

MR. SPEAKER: I will take  the petition. You don’t know the procedure.  You have no idea, I have asked her to prepare petition. I will take the petition. Please resume your seat. (Responding to Smt. Suman Rathode )

(ఈ సందర్భంలో పోడియం వద్ద నున్న తెలుగుదేశం పార్టీ సభ్యురాలు శ్రీమతి సుమన్ రాథోడ్ తిరిగి తమ స్థానానికి వెళ్లారు.)

Now, I am taking up the condolence motions.

## సంతాప ప్రతిపాదనలు

(1). "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ముద్దసాని దామోదర్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది "

శ్రీ ముద్దసాని దామోదర్ రెడ్డి గారు 1985-89, 1989-94, 1994-99 మరియు 1999-2003 సంవత్సరాల కాలంలో కరీంనగర్ జిల్లా కమలాపూర్ శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు.  వీరు శ్రీ ఎన్.టి.  రామారావు గారి మంత్రిమండలి లోనూ, వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు  2012  వ సంవత్సరము ఏప్రిల్, 9 వ తేదీన మరణించారు .

**(2)**. "అంధ్రపదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వడ్డి వీరభద్రరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.’’

శ్రీ వడ్డి వీరభద్రరావు గారు 1985-89 మరియు 1994-99 సంవత్సరాల కాలంలో తూర్పుగోదావరి జిల్లా కడియం శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2012వ సంవత్సరము జూన్, 17వ తేదీన మరణించారు .

**(3).** "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఈ. దేవయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. "

శ్రీ ఈ. దేవయ్య గారు 1983-84 సంవత్సరాల కాలంలో నల్గొండ జిల్లా సూర్యాపేట శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2012 వ సంవత్సరము జూన్, 19వ తేదీన మరణించారు .

**(4).** "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ బీ.వీ. మోహన్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ , శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ బీ.వీ. మోహన్ రెడ్డి గారు 1983-85; 1985-89; 1994-99 మరియు 1999-2003 సంవత్సరాల కాలంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ ఎన్.టి. రామారావు గారి మంత్రి మండలిలోను, అలాగే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మంత్రి మండలిలోనూ వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2012 వ సంవత్సరము జూలై, 27వ తేదీన మరణించారు

**(5).** "ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కలిదిండి రామచంద్రరాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నది. "

శ్రీ కలిదిండి రామచంద్ర రాజు గారు 1983-84; 1985-89; 1989-94; 1994-99 మరియు 1999-2003 సంవత్సరాల కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా ఉండి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ ఎన్ టి. రామారావు గారి మంత్రి మండలిలోను, అలాగే శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారి మంత్రిమండలిలోను వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు .

వీరు 2012వ సంవత్సరము జూలై, 30వ తేదీన మరణించారు.

మ.12.20

(6) "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ. హన్మంత్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ ఎ. హన్మంత్ రెడ్డి గారు 1985-89 సంవత్సరాల కాలంలో ఆదిలాబాద్ జిల్లా ముథోల్ శాసనసభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2012 వ సంవత్సరము ఆగష్టు, 17వ తేదీన మరణించారు.

(7) "ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు డా. కాసరనేని సదాశివ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

డా. కాసరనేని సదాశివ రావు గారు 1985-89 సంవత్సరాల కాలంలో గుంటూరు జిల్లా పెదకూరపాడు శాసనసభ నియాజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియాజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2012 వ సంవత్సరము సెప్టెంబరు, 11వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొద్ది సేపు మౌనం పాటిద్దాం.

(Then the House observed two minutes silence)

MR.SPEAKER: Yes, Members who want to submit the petitions can submit their petitions.

(At that juncture, Members belonging to TRS Party rushed to the podium and started raising slogans.)

శ్రీ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) ః (మైకు లేకుండా) కరెంటు మీద డిస్కషన్‌ను టేకప్ చేయండి. ఈ సభ రైతుల గురించి మాట్లాడకుండా పోతే మనందరం సిగ్గు పడాల్సి వుంటుంది. రాష్ట్రంలో రైతుల కోసం కనీసం ఒక గంట సేపన్నా మాట్లాడండి సార్. రైతుల కోసమన్నా సభను వాయిదా వేయకండి.

MR. SPEAKER: Please give the petitions.

శ్రీ పయ్యావుల కేశవ్ ః (మైకు లేకుండా) రైతుల గురించి ఒక గంట సేపన్నా మాట్లాడండి. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు. ముఖ్యమంత్రి సభకు రారు, మంత్రులు రారు.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I request the Members to please co-operate and go back to their seats.

శ్రీ పయ్యావుల కేశవ్ ః (మైకు లేకుండా) సభలో కరెంటు పరిస్థితే అర్థం కావడం లేదు. కనీసం ఒక గంట సేపన్నా కరెంటు ఆపండి సార్.

(ఈ సందర్భంలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు ''తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి'' అంటూ పదే పదే నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: I request the Floor Leaders to please call back their Members. దయచేసి సహకరించండి.

(INTERRUPTIONS CONTINUED)

Please go back to your seats. I request the Members to please go back to your seats.

శ్రీ పయ్యావుల కేశవ్ ః (మైకు లేకుండా) గవర్నమెంట్‌ను ఒక సజెషన్ ఇవ్వమనండి. మంత్రులు సభకు రావాలి. ఒక్క అర గంటన్నా మాట్లాడకపోతే ప్రభుత్వం సిగ్గు పడాలి.

మిస్టర్ స్పీకర్ః దయచేసి సహకరించండి. కనీసం ఈ రోజన్నా సభ జరిగేటట్లు సహకరించండి.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి) ః (మైకు లేకుండా) నాలుగున్నర కోట్ల మంది తెలంగాణా ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణా తీర్మానాన్ని వెంటనే ప్రవేశపెట్టాలి. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి.

MR.SPEAKER: I urge the Members to please go back to your seats. I request the Floor Leaders to please call back their Members.

(INTERRUPTIONS CONTINUED UNABATED)

The House is adjourned for half an hour.

(Then the House adjourned at 12.26 p.m.)

మ.1.20

విరామం అనంతరం సభ మ.1.27 ని.లకు ప్రారంభమైనది

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

## సభా కార్యక్రమం

శ్రీ పి. కేశవ్ ః అధ్యక్షా, రైతులను కాపాడుదామని ముఖ్య మంత్రి గారిని హామీ ఇవ్వమనండి. రైతులను కాపాడుతామనే మాట చెప్పమనండి. ప్రభుత్వాన్ని ఉరి ( తాడును చూపిస్తూ ) తీయాలి. ఎందుకు ఈ ప్రభుత్వం?

( టి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం వద్దకు చేరుకొని ‘ జై తెలంగాణా, జై తెలంగాణా, తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి ’అంటూ నినాదాలు చేయాసాగారు )

MR.SPEAKER: That is not correct. We should send a good message to the people. That is not correct. Please don’t do that. సభా గౌరవాన్ని కాపాడండి .

(INTERRUPTIONS)

అలా చేయవద్దు. దయచేసి సభా గౌరవాన్ని కాపాడండి. Let us leave it at that.

( పోడియం వద్ద ఉన్న టి.ఆర్.ఎస్ సభ్యుల నుండి ‘ తెలంగాణా తీర్మానం ప్రవేశ పెట్టాలి’ అంటూ నినాదాల కొనసాగింపు )

I request the Members to please maintain restraint. Please don't do that. Show some restraint. I request the Members to please go back to their seats.

MR.SPEAKER: The Statistics for the Tenth Session from 17.09.2012 to 22.09.2012 are placed on the Table.

## 13 శాసనసభ 10వ సమావేశపు గణాంక వివరముల పట్టిక

| | | |
|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | :: 5 |
| 2. | No. of Hours for which the Assembly worked | :: 4 Hrs. Mts.10 |
| 3. | No. of Starred Questions answered orally | :: 28 |
| 4. | No. of answers of starred Questions placed on the Table of the House on 22.09.2012 | :: 27 |
| 5. | No. of answers to Un-Starred Questions placed on the Table of the House on 22.09.2012 | :: 17 |
| 6. | No. of Bills Introduced | :: 3 |
| 7. | No. of Committee Reports presented | :: 2 |

### *PARTY POSITION IN THE ASSEMBLY AS ON 22.09.2012*

| | | |
|---|---|---|
| 1. | Indian National Congress | :: 155 |
| 2. | Telugu Desam Party | :: 86 |
| 3. | Telangana Rashtra Samithi | :: 17 |
| 4. | Y.S.R. Congress Party | :: 17 |
| 5. | All India Majlis Ittehad-Ul-Muslimeen | :: 7 |
| 6. | Communist Party of India | :: 4 |
| 7. | Bharatiya Janata Party | :: 3 |
| 8. | Communist Party of India (Marxists) | :: 1 |
| 9. | Lok Satta Party | :: 1 |
| 10. | Independents | :: 3 |
| 11. | Nominated | :: 1 |
| | Total | :: 295 |

(INTERRUPTIONS CONTINUED UNABATED)

Now with the consent of the House, I adjourn the House *sine die.*

(Then the House adjourned *sine die* at 1.29 p.m.)